# ప్రజాజ్యోతి ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

గురువారం | 10 | జూలై | 2025 | పేజీలు: 7




5

## ఆయిల్ ఫామ్ సాగుకు రైతులు ముందుకు రావాలి

## ఉమ్మడి ఆదిలాబాద్‌లో సార్వత్రిక సమ్మె

# విజయవంతం



7

- జిల్లా వ్యాప్తంగా ర్యాలీలు, ధర్నాలు
- నాలుగు కార్మిక కోడ్‌లు రద్దు చేయాలి
- కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు

కేంద్ర ప్రభుత్వ కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కార్మిక, రైతు సంఘాల సంయుక్త కార్యాచరణ సమితి పిలుపు మేరకు బుధవారం జరిగిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా సంపూర్ణంగా, ప్రశాంతంగా జరిగింది. సార్వత్రిక సమ్మెకు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది.



6

## నానో ఎరువుల పట్ల రైతులకు అవగాహన కల్పించాలి

జిల్లా కలెక్టర్ రాజర్షి షా



## హద్దు మీరితే ఫోక్సో చట్టం

కలెక్టర్ అభిలాష అభినవ్

7

# కన్నుపడితే కబ్జానే...

- చెన్నూరులో రెచ్చిపోతున్న భూ మాఫియా
- ప్రభుత్వ స్థలాలపై కన్నేసి ప్లాట్ల రూపంలో అమ్మకాలు
- అమాయక ప్రజలే లక్ష్యంగా భారీ మోసాలు
- చర్యలు చేపట్టకుండా కొమ్ము కాస్తున్న అధికారయంత్రాంగం

6



# అర్హులకు గుర్తించి రెండు పడకల ఇండ్ల కేటాయింపు

### ఆర్డీవో శ్రీనివాసరావు



**రామకృష్ణాపూర్, జూలై 9 (ప్రజాజ్యోతి):** ప్రభుత్వానికి వచ్చిన దరఖాస్తుల్లో అర్హులను గుర్తించి రెండు పడకల ఇండ్లను కేటాయించడం జరిగిందని మంచిర్యాల ఆర్డీవో శ్రీనివాసరావు అన్నారు. బుధవారం రామకృష్ణాపూర్ పట్టణంలోని ఆర్కే సిఓఏ క్లబ్ లో రెండు పడకల ఇండ్ల నంబర్ల కేటాయింపు కోసం ఆర్డీవో శ్రీనివాసరావు ఆధ్వర్యంలో డ్రా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి విడతగా లబ్ధిదారులకు డ్రా సిస్టం ద్వారా ఎంపిక చేయడం జరిగిందని, రెండు పడకల ఇండ్లను పొందిన వారిలో ఎవరైనా అనర్హులు ఉంటే అధికారులకు నేరుగా కంప్లైంట్ చేయవచ్చని తెలిపారు. కుటుంబంలో ప్రభుత్వ ఉద్యోగి లేకపోవడం సతామగా ప్రభుత్వ ఉద్యోగి కాకపోవడం లాంటి అర్హతలను గుర్తించి రెండు పడకల ఇండ్లను కేటాయించడం జరిగిందని అనుమానాలు ఉంటే అధికారులతో సంప్రదించవచ్చని తెలిపారు.

# మభ్యపెట్టడం మాని శాశ్వత పరిస్కారం చూపండి

### క్వారీ ఏర్పాటుకై ట్రాక్టర్ యూనియన్ నాయకుల డిమాండ్



**చెన్నూరు, జూలై 9 (ప్రజాజ్యోతి):** చెన్నూరు పట్టణ కేంద్రంలో అధికార యంత్రాంగం ఏర్పాటు చేస్తున్న సాండ్ బజార్ ను చెన్నూరు ట్రాక్టర్ యూనియన్ నాయకులు వ్యతిరేకించారు. తాము చేస్తున్న సమ్మె నీరు గార్చేందుకు మాత్రమే సాండ్ బజార్ ఏర్పాటు చేస్తున్నారని, తమ గోడు ఆలకించి అధికారులు శాశ్వత పరిష్కారంగా సమీపంలో గల గోదావరి నదిలో ఇసుక క్వారీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. స్థానికంగా మైనింగ్ మంత్రిగా గడ్డం వివేక్ వెంకటస్వామి ఉన్నప్పటికీ చెన్నూరు పట్టణ ప్రజలకు నాణ్యమైన అందించలేకపోవడం బాధాకరమని సాండ్ బజార్ ఏర్పాటుతో తమకు సైతం పనికి తగ్గ ప్రతిఫలం అందదని, కావున తమ సంక్షేమార్ధం మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి గోదావరి నదిలో ఇసుక క్వారీ ఏర్పాటు చేయాలని, లేని పక్షంలో ఆందోళన ఉదృతం చేస్తామని ట్రాక్టర్ యూనియన్ నాయకులు హెచ్చరించారు.

# ప్రాణాలు ప్రాణంగా పెట్టి ప్రయాణం

### రోడ్లు ఇలా.. ప్రయాణం ఎలా ?



**కొమురం భీం జిల్లా ప్రతినిధి, జూలై 9 (ప్రజాజ్యోతి):** కొమురం భీం జిల్లా కేంద్రంలోని వాంకిడి మండలం ఇందానీ తేజాపూర్ నవెగూడా కిరిడీ గాడ్ జంగం గ్రామాల మీదుగా వెళ్లే దారి ఇది మహారాష్ట్ర లింకు రోడ్డు మొత్తం గుంతలమయంతో నీరు నిండి ప్రయాణికులకు ఇబ్బందులుగా మారింది ప్రయాణం చేయాలంటే ఏ గుంత ఏడవుందో అర్థం కాని పరిస్థితి వాహనదారులు తీవ ఇబ్బందులు పడుతున్నారు ఈ రోడ్డుని వెంటనే బాగు చేయాలని భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డివైఎఫ్ఐ కొమురం భీమ్ జిల్లా కార్యదర్శి గోడిసెల కార్తీక్ ప్రభుత్వాన్ని జిల్లాలో ఉన్న అధికారులని కోరారు.

# పండగ వాతావరణంలో మహిళా శక్తి సంబరాలు

- ప్రతి నిరుపేద మహిళలను సంఘాలలో చేర్పించి, వారి ఆర్థిక తోడ్పాటుకు కృషి చేయాలి
- బోథ్ ఐకెపి ఏపీఎం మాధవ్





**బోథ్ జులై 9, (ప్రజాజ్యోతి):** మహిళా శక్తి సంబరాలు ఒక పండుగ వాతావరణం లో జరుపుకోవాలని బోథ్ ఐకెపి ఎపి ఎం పి. మాధవరావు పిలుపు నిచ్చారు. ఇంద్ర మహిళా శక్తి సంబరాలలో భాగంగా రాష్ట్ర పేదరిక నిర్మూలన సంస్థ ముఖ్య కార్యనిర్వహణాధికారి ది వ్యాదేవరాజన్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రాథోడ్ రవీందర్ ఆదేశానుసారం బోథ్ మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో ప్రత్యక్ష మండల సమాఖ్య సమావేశం ఏర్పాటు చేసి గత 2024 నుంచి 25 వరకు ఇంద్ర మహిళా శక్తి కార్యక్రమాల్లో అమలు చేసిన పథకాలపై చర్చించి ఈ ఏడాది 2025 26 సంవత్సరంలో ఇంద్రా మహిళా శక్తి కార్యక్రమంలో అమలు చేసి పథకాల పై విభజించారు. ఈ సందర్భంగా బోథ్ ఏపీ ఎం మాధవ్ మాట్లాడుతూ 18 నుంచి 60 సంవత్సరాలు వయసు లోపల ఉన్న ప్రతి మహిళను సంఘాల్లో చేర్పించాలని సూచించారు. 65 సంవత్సరాలు దాటినా వృద్ధులకు 15 నుంచి 18 సంవత్సరాల లోపు ఉన్న కిషోర్ బాలికల నూతన సంఘాలు ఏర్పాటు చేసి వారికి ఆర్థిక తోడ్పాటు అందించాలని అన్నారు. స్వయం సహాయక సంఘంలో ఉన్న ప్రతి మహిళలకు వయసుని బట్టి పిఎం జెజిబివై, పి ఎంఎస్ బి వై సంఘం సభ్యులు కుటుంబంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఈ ఇన్సూరెన్స్ పథకంలో చేర్పించి వారికి ఆర్థిక భద్రత కల్పించాలని అన్నారు. మహిళా సంఘాల కుటుంబంలో వారి పిల్లలు చదువుకొని నిరుద్యోగులుగా ఉంటే వారిని గుర్తించి ఆరిశెట్టి ద్వారా శిక్షణ ఇప్పించి వారికి ఉపాధి కల్పించాలని అని అన్నారు. సంఘంలో ప్రతి సంఘానికి పుస్తక నిర్మాణ కోసం ఒక బుక్ కీపర్ని ఏర్పాటు చేసి వారి ద్వారా పుస్తక నిర్వహణ నిర్వహించుకోవాలని అన్నారు. బ్యాంకు రుణాలు సిఐఎఫ్ రుణాలు స్త్రీనిధి రుణాలు తీసుకొని తిరిగి చెల్లించని మొండి సంఘాలను గుర్తించి మొండి బకాయిలను కట్టించి తిరిగి వారికి రుణాలు ఇప్పించాలని అన్నారు. ప్రతి గ్రామ సంఘంలో ప్రతి గ్రామ సంఘంలో ప్రతి గ్రామ సంఘంలో ఉన్న స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు స్త్రీనిది నుంచి రుణాలు అందించి ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందించాలని అన్నారు. ప్రతి సంఘంలోని సభ్యురాలకు ఆదనపు ఆదాయం వచ్చే విధంగా ప్రణాళిక తయారు చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అన్నారు. ప్రతి సంఘం నెలకు రెండు సార్లు సమావేశాలు నిర్వహించి మొదటి సమావేశంలో లావాదేవీలకు రెండవ సమావేశంలో సామాజిక కార్యక్రమాలు పైన సమావేశం నిర్వహించుకోవాలని అన్నారు. ప్రతి సమావేశంలో మహిళా సంఘాల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న రుణ బీమా, ప్రమాద బీమాలపై చర్చించుకోవాలని అన్నారు. ప్రతి సంఘ సభ్యురాలకు ఎంటర్ప్రైజ్ పైన ఇంద్ర మహిళా శక్తి కార్యక్రమం లో భాగంగా రాష్ట్ర పేదరిక నిర్మూలన సంస్థ అమలు చేస్తున్న ప్రతి పథకంపై మహిళా సంఘాలకు అవగాహన కల్పించాలని అన్నారు. ప్రతి ఒక్క వివో ఏ పి ఎమ్ ఎఫ్ కింద 40,000 సీట్ క్యాపిటల్ పొందే విధంగా ప్రణాళిక తయారు చేయాలన్నారు. ప్రతి గ్రామంలో చదువురాని నిరక్షరాస్యులైన మహిళలను గుర్తించి ఉల్లాస్ యాప్ లో అప్ లోడ్ చేసి చదువు నేర్పి వారిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని అన్నారు. టాస్‌లో భాగంగా తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా ఎస్సెస్సి, ఇంటర్మీడియట్ కోర్సులకు 2025- 26 సంవత్సరంలో రిజిస్ట్రేషన్ చేయించాలని, ఆడిట్ అయిన గ్రామ సంఘాలకు రిటర్న్ సమర్పించి సిద్ధం చేయాలి పాఠశాల పిల్లలకు రెండు జతలు బట్టలు కుట్టి త్వరగా అందించాలి అని అన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ వ్యాపారాలు చేసుకునే మహిళలకు పీఎం ఎఫ్ ఎం ఈ, పిఎం ఈ జీ పి కింద రుణాలు అందిస్తే 35% సబ్సిడీ అమౌంట్ లభిస్తుందని అన్నారు. ఈనెల తొమ్మిది నుంచి అన్ని గ్రామ సంఘాలలో సమావేశాలు నిర్వహించి ఇంద్రా మహిళా శక్తి కార్యక్రమాలు అమలుపై చర్చించి రాబోయే రోజుల లో చేపట్టే కార్యక్రమాలపై చర్చించాలని అన్నారు. ఇంద్ర మహిళా శక్తి కార్యక్రమాలు ఈ నెల 10 నుంచి 16 వరకు ఒక పండగ వాతావరణంలో నిర్వహించాలని, గ్రామ సంఘాల ఓబీలకు వివోఏ లకు కోరారు. ఈ కార్యక్రమంలో మండల సమైక్య ఓబీలు గ్రామ సంఘాల ఓబీలు, సీసీలు, వివో ఏలు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మానవ జీవితానికి మార్గదర్శనం చేస్తూ జ్ఞానమార్గం చూపించేదే గురువు

### సేనాపతి ప్రవీణ్ కుమార్ ఆచార్యులు



**నిర్మల్ జిల్లా ప్రతినిధి , జూలై 9 (ప్రజాజ్యోతి):** గురువును భగవంతునికన్నా ఉన్నతంగా భావించే దేశం ప్రపంచంలో ఏదైనా ఉందీ అంటే అది హిందూ దేశం మాత్రమేననీ ప్రపంచ దేశాలలో ఎక్కడా గురువు అనే భావనే ఉండదని గురువు మనలోని మాలిన్యాలను తొలగించి అత్యుత్తమ వ్యక్తిగా తయారుచేస్తారని శ్రీ వైష్ణవ బ్రాహ్మణ సేవ సంఘ గౌరవాధ్యక్షులు శ్రీమాన్ సేనాపతి ప్రవీణ్ కుమార్ ఆచార్యులు తెలిపారు. గురువు అంటే చీకటిలో నుండి వెలుతురులోకి తీసుకువచ్చేవాడని అన్నారు. అజ్ఞానులను జ్ఞానమార్గం వైపు నడిపించి, మార్చగలిగేది గురువు మాత్రమే అని ప్రవీణ్ కుమార్ ఆచార్యులు అన్నారు. అందుకే గురువును "గురుబ్రహ్మః-గురువిష్ణుః-గురుర్దేవో మహేశ్వరః" అంటూ కీర్తిస్తుంటారు అని ఆయన సూచించారు. గురువు కొరకు పరితపిస్తూ అన్వేషిస్తేనే సద్గురువు లభిస్తాడు. గురువును భక్తితో పూజించాలి. మనలో మనకు తెలియకుండా నిద్రాణమై ఉన్న అహాన్ని తొలగించేది గురువు మాత్రమే అని ఆయన తెలిపారు. గురువు భగవంతునికన్నా శక్తిమంతుడనీ ,గురువు కోరికలను తీర్చడు. శిష్యునికి ఏది అవసరమో దానిని ఇస్తాడంటూ ఒక మహానుభావుడు గురువును గూర్చి చెబుతూ "గొడుగు వర్షాన్ని ఆపలేకపోవచ్చు. కాని వర్షంలో వెళ్ళడానికి ఉపయోగపడుతుందని , గురువు గొడుగులాంటి వాడు" అని తెలిపారని గుర్తుచేశారు. అలాగే అవతార పురుషులైన రాముడు, కృష్ణుడు తదితరులందరూ గురువులవద్ద విద్యనభ్యసించినవారేనని సూచించారు. ఆషాఢ పూర్ణిమను గురుపూజా ఉత్సవంగా నిర్వహిస్తుంటామని తెలిపారు. ఈరోజును వ్యాసపౌర్ణమి అని కూడా అంటారని. మన సమాజం వ్యాసమహర్షిని గురువుగా స్వీకరించారని అంతకుముందు నుండి ఎంతోమంది గురుశ్రేష్ఠులుండగా వ్యాసమహర్షినే గురువుగా ఎందుకు స్వీకరించారనే అనుమానం రాక తప్పదనీ అంటూ ఋక్కులు, యజుస్సులన్నిటిని కలిపి యజుస్సంహితగా, సామాలన్ని కలిపి సామ సంహితగా, అధర్వం మంత్రాలన్ని కలిపి అధర్వ సంహితగా తయారు చేశారని ఆచార్యులు తెలియజేశారు.

# బురద కష్టాలకు చెక్ పెడుతున్న ఉమేష్



**బోథ్, జూలై 9 (ప్రజాజ్యోతి):** బోథ్ మండలం నుండి హనుమాన్ నగర్ గ్రామానికి వెళ్లాలాలన్న, గ్రామం మీదుగా ఇక్కడి రైతులు తమ పొలాలకు వెళ్లాలన్న నిత్యం ఇబ్బందులు పడుతున్నారు. చిన్నపాటి వర్షానికే దారంతా బురదమయంగా తయారవుతోంది. ఈ దారిగుండా వెళ్లాలంటే ఇబ్బందిగా ఉంది. దింతో హనుమాన్ నగర్ గ్రామస్తులు, రైతులు ఈ విషయాన్నీ బోథ్ డెవలప్మెంట్ గ్రూప్ ద్వారా సామాజిక కార్యకర్త, సొసైటి డైరెక్టర్ చట్ల ఉమేష్ దృష్టికి తీసుకువెళ్లారు. దీనికి స్పందించిన ఉమేష్ సమస్యను పరిష్కరిస్తానని వారికి హామీ ఇచ్చారు. బుధవారం రహదారినీ బాగు చేయించి తన సొంత డబ్బులతో మొరం పోయించి రైతుల, గ్రామస్తుల కష్టాలు తీర్చారు. మండలంలోని సాయి నగర్‌లోని బుడగ జంగం కాలనీ దారి మొత్తం బురదతో నిండి అస్తవ్యస్తంగా తయారైంది. దీంతో ఆ కాలనీ ప్రజలు ఉమేష్ దృష్టికి తీసుకు వచ్చారు. చెప్పిన వెంటనే బురదన తొలగించి ఎర్ర మొరం పోయించి కాలనీ ప్రజలకు బురద కష్టాన్ని తొలగించారు. గ్రామస్థులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపి అభినందించారు.

# పోడు రైతులు అటవీ అధికారుల మధ్య భూ వివాదం

- విచారణ జరిపిన జిల్లా అటవీ శాఖ అధికారులు
- సద్దు మణిగిన వివాదం



**ఆదిలాబాద్ బ్యూరో , జూలై 9 (ప్రజా జ్యోతి ):** సిరిచెల్మ టైగర్ జోన్ అటవీ ప్రాంతంలో ఇటీవల నెలకొన్న భూ వివాదానికి అటవీ శాఖ జిల్లా అధికారులు తెరదించా రు. ఇటీవల అటవీశాఖ అధి కారులు సిరిచెల్మ టైగర్ జోన్ అటవీ ప్రాంతంలో మొక్కలు నాటే సమయంలో ఆ భూము లు మావి అంటూ పోడు రైతులు ఆందోళనకు దిగారు. దీంతో పోడు రైతులు అటవీ అధి కారుల మధ్య భూవివాదం తలెత్తింది. ఈ విషయం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సైతం కలుగ జేసుకొని పోడు రైతుల కు అండగా నిలిచి ఆందోళన చేపట్టారు. అటవీ అధికారులు ఆ భూములను ఖాళీ చేసే కొరకు కదిలేది లేదంటూ బీ ష్మించుకొని రోడ్డుపై బైఠా యిం చి ఎమ్మెల్యే ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. దీంతో జిల్లా అటవీశాఖ అధికారులు బుధవారం సాయం త్రం క్షేత్రస్థాయికి వెళ్లి విచారణ చేపట్టారు. సిరిచెల్మ రేంజ్‌లోని తలమద్రి బీట్‌లోని అటవీ భూ మిపై అక్రమంగా జరిగిన సం ఘటనతో, జిల్లా అటవీ అధికారి ఆ భూమిని సంద ర్శించి పరిశీలించారు. డిఎఫ్ఓ సంబంధిత భూ యజమానులతో మా ట్లాడి సంఘటనల గురించి వారి వాదనలను విన్నారు. 2017లో మరింత ఆక్రమణలను ఆపడానికి క్షేత్రంలో కందకం వే యబడిందని కూడా తేలింది. అయితే ఆక్రమణదారులు దీ నిని దాటి భూమిని మరింత ఆక్రమించారు. ప్రభుత్వం చేసిన 2008 అటవీ హక్కుల సర్వే గురించి డి ఎఫ్ ఓ ఆరా తీశారు. 6 (షేక్ నదీమ్, షేక్ జు మ్మా, షేక్ ఇబ్రహీం, షేక్ జావీ ద్, షేక్ ఇస్మాయిల్) మందీ ముందుకు వచ్చి 2008 సర్వే రసీదులను చూపిస్తామని హా మీ ఇచ్చారు. ఇవి పాత ఆక్రమ ణలు, ఇతర ఆక్రమణలు కొత్త వి అని గ్రామస్తులు అంగీకరిం చినట్లుగా, ఇటీవల ఆక్ర మించ బడిన భూమిని అప్పగించ డా నికి వారు సిద్ధంగా ఉన్నారు. గ్రామస్తులు తమ 2008 సర్వే స్లిప్పులు తెస్తామని చెప్పడం తో డి ఎఫ్ ఓ రాత్రి 10:30 గం టల వరకు సిరిచెల్మ రేంజ్ ఆఫీ సులో వేచి ఉన్నారు. కానీ ఎవరూ కనిపించలేదు. ఆఫీసును సందర్శించడానికి ఎవరు కూడా రాలేదు. ఈ వివాదం పరి ష్కరించారు. ఇకపై శాంతి యుతంగా చెట్ల పెంపకం చేపడతారని డి ఎఫ్ ఓ తెలిపారు. చెట్లను నరికివేయవద్దని, ఆక్ర మణలు, కలప నరికివేత చేయవద్దని ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులను కోరారు. అభివృ ద్ధి కోసం జిల్లా పరిపాలనకు కొంత పథకం ఇవ్వాలని కూడా కోరారు. తనిఖీ లలో ఉన్న వ్య క్తులను అనుసరించండి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్ర శాంత్ పాటిల్, ఐఎఫ్ ఎస్,డి ఎఫ్ ఓ ఆదిలాబాద్, రేవంత్ చంద్ర, ఐఎఫ్ ఎస్, ఎఫ్ డీ ఓ ఉట్నూర్, నాగావత్ స్వామి, ఎఫ్ ఆర్ ఓ సిర్చెనా, శ్రీనివాస్ రెడ్డి, ఎఫ్ ఆర్ ఓ టాస్క్ ఫోర్స్, పుండలిక్, ఎఫ్ ఆర్ ఓ ఇచ్చో డ, ఎస్ ఐ ఇచ్చోడ, అల్తాఫ్ మాజీ ఎంపిటిసి సదర్ ఖాజా, షేక్ జావీద్ పాల్గొన్నారు.

# విద్యుత్ తీగలతో వేట.. షాక్ తగిలి ఒకరు మృతి



**వాంకిడి, జూలై 9 (ప్రజాజ్యోతి):** వాంకిడి మండలం నవేదరి గ్రామానికి చెందిన ఆత్రం సంగీత భర్త తిరుపతి చావుకు కారకులైన పూసం కేశవరావు, మండోరే బురియ మహేష్, మడావి భీమ్రావు,, మాడవి భీం రావు,ఆర్క మహేష్ లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రశాంత్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. పైన తెలిపిన 5గురు వ్యక్తులు తిరుపతినీ జనవరి 29న ఇంటి నుండి అటవీజంతుల వేటకు వెళ్దామని సమీప అడవికి తీసుకువెళ్లారు. అడవిలో అడవి జంతువులకు కరెంటు ఉచ్చు బిగిస్తున్న సమయంలో తిరుపతి కరెంటు షాక్ గురై మృతి చెందగా విషయం బయటకు తెలిస్తే తమ పైకి వస్తుందని కేశవరావు, మహేష్, భీంరావు,రమేష్, భీమ్రావులు తిరుపతి మృతదేహాన్ని గుట్టపై పడవేసి యధావిధిగా మరుసటి రోజు ఇంటికి చేరుకున్నారు. భర్త తిరుపతి ఇంటికి రాకపోవడంతో సంగీత కేశవరావు, మహేష్, భీమ్రావులను తన భర్త ఎక్కడ ఇంటికి రాలేదని అడగగా తమకు తెలియదని సమాధానం ఇచ్చారు. సంగీత భర్త తిరుపతి అప్పుడప్పుడు మతిస్థిమితం సరిగా లేక రెండు రోజుల వరకు ఇంటికి రాకుండా ఉండేవాడని అలానే ఇంటికి వస్తాడని కుటుంబ సభ్యులు తిరుపతి కోసం గాలించి ఊరుకున్నారు. జనవరి 31న తిరుపతి కుళ్ళిన మృతదేహం గుట్ట పై లభ్యం కావడంతో సహజంగానే చనిపోయి ఉంటాడని భావించిన కుటుంబ సభ్యులు తమ ఆచారం ప్రకారం దహన సంస్కారాలు నిర్వహించారు. జులై 7న సంగీత ఫిర్యాదు మేరకు 5గురిపై కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

# మండల అన్ని శాఖల అధికారుల సమీక్షా సమావేశం





**వాంకిడి, జూలై 9 (ప్రజాజ్యోతి):** వాంకిడి రైతు వేదికలో మండల ప్రత్యేక అధికారి రాథోడ్ భిక్కు ఆద్వర్యంలో మండలములోని అన్ని శాఖలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశములో వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు ఎరువులు సకాలములో అందించాలని, ఎరువుల కొరత లేకుండా చూడాలని, టోకెన్ ద్వారా ఎరువుల పంపిణీ చెయ్యాలని వ్యవసాయ అధికారి గోపినాథ్ ను ఆదేశించారు. వర్షాకాలం మొదలైనందున గ్రామాలలో వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ముందస్తు జాగ్రత్తలపై గ్రామాలలో అవగాహన కల్పించాలని, పీహెచ్సి లలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని మెడికల్ ఆఫీసర్ వినయ్ ఉప్రే ను ఆదేశించారు. మండలములో మంజూరు అయిన ఇందిరమ్మ ఇండ్లు అన్నింటికి మార్క్ ఔట్ ఇచ్చి నిర్మాణ దశలోకి తీసుకు రావాలని , దశల వారీగా ఫోటోలు ఆన్లైన్ చెయ్యాలని, ఏఇ హౌసింగ్, పంచాయతీ కార్యదర్శి లను ఆదేశించారు. వర్షాకాలం మొదలైనందున అన్ని గ్రామ పంచాయతీలలో వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటాలని, నర్సరీ లలో ఉన్న మొక్కలు రోడ్డుకు ఇరువైపుల నాటాలని, తక్కువ పురోగతి ఉన్న సిబ్బందికి శ్రీముఖాలు జారీ చేస్తామని హెచ్చరించారు. ఈ సమీక్షా సమావేశంలో ఎంపీడీఓ వి. ప్రవీణ్ కుమార్, మండల వ్యవసాయ అధికారి గోపినాథ్, ఏ ఇ ఆర్ ఎస్ డబ్ల్యు శైలేందర్, ఏఇ హౌసింగ్ నాగరాజు, ఏపిఓ శ్రావణ్ కుమార్, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ అన్నదాత తరపున పేదరైతకు సన్మానం




**ఖానాపూర్, జూలై 9 (ప్రజాజ్యోతి ) :** ఖానాపూర్ లైన్స్ క్లబ్ అన్నదాత తరపున పట్టణంలోని శ్రీరామ్ నగర్ కు చెందిన పేద రైతు కుంచాల రాజన్నకు లైన్స్ క్లబ్ అధ్యక్షులు సాదుల వెంకటస్వామి కోశాధికారి పిసర రామచందర్ సన్మానం చేశారు రేక్కడితే గాని బుక్కాడని రైతు కష్టం వెలగట్టలేనిదని రామ్ చందర్ అన్నారు ఈ సందర్భంగా ఆయనను సన్మానించి ఆర్థిక సహకారం అందించారు దేశానికి వెన్నెముక రైతేనని కొనియాడారు. ఈ కార్యక్రమంలో లయన్ సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక లారీ పట్టివేత



**బోథ్, జూలై 9 (ప్రజాజ్యోతి):** బోథ్ మండల కేంద్రానికి సమీపంలో ఇసుకను అక్రమంగా తరలిస్తున్న లారీని పక్క సమాచారంతో పట్టుకున్నట్లు ఎస్సై ఎల్ ప్రవీణ్ బుధవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మల్ నుండి బోథ్ కు ఎటువంటి బిల్లులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారని సమాచారంతో మండల కేంద్రానికి సమీపంలో లారీని పట్టుకున్నట్లు తెలిపారు. ముఖ్యంగా వాహనాన్ని తనిఖీ నిర్వహించగా ఎటువంటి బిల్లులు లభించలేదని దీంతో లారీని పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు. అలాగే అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, ఎటువంటి బిల్లులు చెల్లించకుండా రవాణా చేయడం చట్టరీత్యా నేరమని తెలిపారు.

# మంత్రి సీతక్క జన్మ దిన శుభ సందర్భంగా చెట్టు నాటిన మహిళా సంఘాల సభ్యులు



**బోథ్, జూలై 9 (ప్రజాజ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలంలోని పిప్పల్ ధరి గ్రామంలో రాష్ట్ర తెలంగాణ రాష్ట్ర గ్రామీ ణ అభివృద్ధి,పంచాయతీరాజ్, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనస్సురి అనుసూయ (సీతక్క) జన్మదినోత్సవాన్ని పు రస్కరించుకొని మహిళా సం ఘం సభ్యులు మొక్కలు నాటి తమ అభిమానం చాటుకు న్నారు. బుధవారం బోథ్ మం డలంలోని పిప్పల్ దరి గ్రామం లో మాజీ జ్యోతీ గ్రామ సంఘం అధ్యక్షులు ఆత్రం గంగాదేవి వివోఏ కారం భాగ్యలక్ష్మి మహిళా సంఘ సభ్యులు కలిసి మంత్రి జన్మదినోత్సవం జ్ఞాపకార్థం చెట్లు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి అష్టైశ్వర్యాలతో, ఆరోగ్యంగా మరెన్నోపుట్టిన రోజులు జరు పుకోవాలని కోరుకున్నారు.

# మంత్రి సీతక్క జన్మదిన వేడుకలు



**ఖానాపూర్, జూలై 9 (ప్రజాజ్యోతి ):** రాష్ట్ర మంత్రి సీతక్క జన్మదిన వేడుకలు దళిత వాడల్లో ఘనంగా మహిళా కాంగ్రెస్ శ్రేణులు జరిపారు. ఈ సందర్భంగా కేకులు కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. సీతక్క దళిత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దుర్గాభవాని అన్నారు.

## విద్యార్థులకు నోట్ బుక్‌లు, పెన్నులు పంపిణీ



**ఆదిలాబాద్, జూలై 9 (ప్రజా జ్యోతి ):** తల మడుగు మండలం లోని లచ్చంపూర్ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో సమనుజ్ఞట్రస్ట్, ప్ర ముఖ న్యాయవాది కె. విశ్వనా థ్ (న్యాయవాది) తరపున పేద విద్యార్థులకు. నోట్ బుక్కులు. పెన్నులు పెన్సిల్లు పంపిణీ చే శారు. ఈ కార్యక్రమంలో స మనుజ్ఞ ట్రస్ట్ చైర్మన్, న్యాయ వాది కుర్మే విశ్వనాథ్ ఈ కార్య క్రమములో పాల్గోన్నారు. కే వి శ్వనాథ్ న్యాయ వాది, ట్రస్ట్ చై ర్మెన్, వైస్ చైర్మెన్ సోని, మాజీ ఆదిలాబాద్ మండల్ వైస్ ఎం పీపీ. బయన్ వార్ గంగారెడ్డి, ఆదిలాబాద్ జిల్లా కళా కారుల సంఘం అధ్యక్షుడు మామిడి లక్ష్మణ్, కతులాపూర్ శ్రీనివాస్, మాజీ సర్పంచ్ ముల్కల రాజే శ్వర్, గ్రామ పెద్ద ఎడ్ల ఆశన్న, ఎడ్ల చిన్న ఆశన్న, యూత్ ప్రెసిడెంట్ సారంగుల రవి, దు వాసభగ వాన్లు, దొనపెల్లి రాజు, హెచ్ఎం శ్రీనివాస్ కల్పనా, వి ద్యార్థులు. ఉపాధ్యాయులు. గ్రామ సభ్యులు తదితరులు పాల్గోన్నారు.ట్రస్ట్ చైర్మన్ కుర్మే విశ్వనాథ్ న్యాయవాది, మా ట్లాడుతూ ఆదిలాబాద్ జిల్లా లోని అట్టడుగు పేద ప్రజల పిల్లల, తల్లీ తండ్రుల ఆర్థిక పరిస్థితులు సక్రమముగా లేని విద్యార్థులకు మా ట్రస్ట్ తరపు న ఉన్నత చదువుల కోసం భవిషత్‌లో అనేకమైన సహాయ సహ కారాలు అందిస్తామని తె లియజేశారు.

## నా భూమి దారిని కబ్జా చేశారు నాకు న్యాయం చేయండి



**వాంకిడి, జూలై 9 (ప్రజాజ్యోతి):** ఆసిఫాబాద్ మండలం నందుప గ్రామానికి చెందిన లెండుగురే సోమయ్య నా దారిని కబ్జా చేశారు అని ఆవేదన వ్యతిరేకం చేశారు నాకు న్యాయం చేయలని వారు కోరారు. తనకు దారి సమస్య ఉందని పరిష్కరించాలని వేడుకుంటున్నాడు. భూమిని దరిని ని కబ్జా చేశారని కోర్టులో కేసు ఉన్నప్పటికీ, కోర్టు నుంచి ఇంజక్షన్ ఆర్డర్ వచ్చినప్పటికీ న్యాయం జరగడం లేదని తెలిపారు.ఈ సందర్భంగా బాధితుడు సోమయ్య మాట్లాడుతూ గ్రామ శివారులోని నా పట్టా భూమి సర్వే నంబర్ 51/ఏ విస్తీర్ణం ఎ.గు. 2.1400.ఐనా భూమిని కబ్జా చేసి దారిని ఆక్రమించిన కబ్జాదారులు ఆక్రమించారని నాకు న్యాయం చేయాలనీ అన్నట్లుగా నా భూమిని దారిని కబ్జా చేశారన్నారు.నాకు కబ్జాదారులతో అన్యాయం చేస్తున్నారు వారు ఆవేదన వ్యక్తంచేశారు.ఇట్టి వివాదం కోర్టులో కేసు, ఇంజక్షన్ ఆర్డర్ ఉన్నప్పటికీ వారు లెక్కచేయకుండా దారిలో అక్రమంగా ఇంటి నిర్మాణాన్ని కొనసాగిస్తున్నారన్నారు. ఇట్టి వివాదం 3 నెలలుగా నడుస్తోందని, కావున నాకు నాయ్యం రెవిన్యూ అధికారులు నాయ్యం చేయాలి కోరతున్నాను.

## టోర్నమెంట్ ప్రారంభించిన డీఎస్పీ



**బేజ్జూర్, జూలై 9 (ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలోని పోలిష్ స్టేషన్ ఆవరణలో బుధవారం వాలీబాల్ క్రీడలను డిఎస్పి రామా నుజన్ ప్రారంభించారు. క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శారీరక ఆరోగ్యం పెరుగుతుందని. రానున్న రోజుల్లో యువకులు మరింత ఉన్నత శిఖరాలకు ఎదిగి అభివృద్ధి చెందాలని అన్నారు. యువత చేదువ్యసనాల బారిన పడవద్దని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై సర్తాజ్ పాషా.ఎ ఎస్సై మెహన్ పాల్గోన్నారు.

### ప్రభుత్వ ఉపాధ్యాయుడు అతని భార్య

# ముఠాతో కలిసి, నకిలీ పత్రాలు సృష్టించి భూ మోసాలు

- నకిలీ పత్రాలు సృష్టించి ప్లాట్‌ల అమ్మకం పేరుతో రూ. 23 ల క్షల మోసం చేసిన ఘటనలో ఆరుగురిపై కేసు నమోదు, అరెస్ట్, రిమాండ్
- నకిలీ పత్రాలు సృష్టించి వేరొ కరి భూములను వీరి భూము లుగా నమ్మబలికి మోసం చేసిన ముఠా
- భూ బాధితులు నిర్భయంగా జిల్లా పోలీసు యంత్రాంగాన్ని సంప్రదించాలి
- ప్రజలను మోసం చేసే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరిక
- ఆది లాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి



**ఆదిలాబాద్ బ్యూరో , జూలై 9 (ప్రజా జ్యోతి ):** ప్రజలను మోసం చేస్తూ భూమాఫియా సృష్టిస్తున్న మూట సభ్యులను అరెస్టు చేసి రిమూండకు తరలించినట్లు ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి తెలిపారు. నకిలీ పత్రాలు సృష్టించి ప్లాట్ల అమ్మకం పేరు తో రూ 20 తీసుకొని మోసం చేసిన ఘటనలో ఆరుగురుపై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు పేర్కొన్నారు. నకిలీ పత్రాలు సృష్టించి వేరొకరి భూములను వీరి భూము లుగా నమ్మబలికి మూఠా మోసం చేసిందని అ న్నారు. దాసరి జ్యోతి ( ప్రస్తుతం రిమాండ్ ఉన్న నిందితురాలు) గుగులోత్ బాపురావు (ప్రభుత్వ ఉపాధ్యాయుడు), గోడ్డెంల శ్రీనివాస్, గుగులోత్ అంబికా (ఉపాధ్యాయుడి భా ర్య), పాలేపు శ్రీనివాస్, మల్లే పల్లి భూమన్న, ఆదిలాబాద్ పట్టణంలోని పీహెచ్ సి కాలనీ లో నివాసముంటున్న అరేవార్ రాజన్న (వయస్సు: 66), పద వీ విరమణ చేసిన కోర్టు ఉద్యో గి, జూలై 8, 2025 సాయంత్రం 8:00 గంటల సమయంలో ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్‌కు వచ్చి రాతపూర్వ కం గా ఫిర్యాదు అందజేశారు. ఫిర్యాదిలో తెలిపిన వివరాల ప్రకారం %-%2023 సంవత్స రం లో దాసరి జ్యోతి, గుగులోత్ బాపురావు అనే ఇద్దరు వ్యక్తు లు తమకు సుపరిచితులుగా తమకు దగ్గరగా వచ్చి, తక్కు వ ధరకు ప్లాట్‌లు లభిస్తున్నా యని చెప్పి సర్వే నంబరు 68/ 54/4లోని ప్లాట్ నంబర్లు 28, 29, 30, 65లు చూపించారు. ఈ ప్లాట్‌లు చూసి రాజన్న వా రికి నచ్చడంతో కొనుగోలు చే యాలని నిర్ణయించుకున్నారు. దీనంతటిని దాసరి జ్యోతి, గు గులోత్ బాపురావు కలిసి, కాం డవేని సత్యమ్మ, కాండవేని కల్యాణి లు జనరల్ పవర్ ఆ ఫ్ అటార్నీ ద్వారా గోడ్డెంల శ్రీని వాస్, గుగులోత్ అంబికా, పా లేపు శ్రీనివాస్, మల్లేపల్లి భూ మన్న ల పేర్లపై రిజిస్ట్రేషన్ చే యించారని బాధితులతో న మ్మబలికి, 2023 మే 25న బాధితురాలు తరపున రిజిస్ట్రే షన్లు చేయించారు. ప్లాట్ నెం. 65 – రాజన్న కుమార్తె అరేవార్ రోజా పేరుపై, ప్లాట్ నెం. 28 – రాజన్న అల్లుడు గడ్డేవార్ మ హేష్ పేరు పై,ప్లాట్ నెం. 29, 30 – తన పేరుపైరిజిస్ట్రేషన్ జ రిగిందని తెలిపారు. మొత్తం నాలుగు ప్లాట్‌లకు రూ. 23 లక్షలు చెల్లించినట్లు బాధితు లు పేర్కొన్నారు. నవంబర్ 20 24లో ప్లాట్ చుట్టూ ఫెన్సింగ్ వేయడానికి వెళ్లిన సమయం లో, ఇప్పటికే ఎవరో ఫెన్సింగ్ వేసి ఉన్నట్లు గుర్తించి, బాధి తురాలు నిందితులైన దాసరి జ్యోతి, బాపురావును అడిగి నప్పుడు వారు సరైన సమా ధానం ఇవ్వలేదని తెలిపారు. తరువాత విచారణలో ఈ ప్లా ట్‌లు అప్పటికే మరొకరికి విక్ర యించబడ్డాయని తెలిసిందని పేర్కొన్నారు.ఈ వ్యక్తులు నకిలీ లేఅవుట్ పత్రాలు తయారు చేసి తమకు మోసం చేశారని, అసలు తమకు ఉన్న హక్కు లే ని ప్లాట్‌లను చూపించి, నకిలీ పత్రాలతో రిజిస్ట్రేషన్ చేసి, డ బ్బు తీసుకుని మోసం చేశారని తెలిపారు. తాము వాటిని కొ నాలని లేదని, డబ్బు తిరిగి ఇవ్వాలని కోరగా, ఇప్పటి వర కు మోసగాళ్లు తిరస్కరిస్తూ వ చ్చారని పేర్కొన్నారు. పైన పేర్కొన్న ఆరుగురిపై చట్టపర మైన చర్యలు తీసుకోవాలని రాజన్న పోలీసులను కోరడం తో, ఈ మేరకు ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, దర్యాప్తు కొన సాగుతున్నదని ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి తెలి పారు. ముఖ్యంగా వీరి బాధి తులు ఇంకా ఎవరైనా ఉన్న యెడల పోలీస్ యంత్రాంగాన్ని నిర్భయంగా సంప్రదించాలని, వారి కేసులను సైతం నమోదు చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. పోలీసు యం త్రాంగం ఎల్లవేళలా అండగా ఉంటుందనే విషయాన్ని మర్చి పోకూడదని తెలిపారు. ఈ కా ర్యక్రమంలో రూరల్ సీఐ కె ఫణిదర్, ఎస్సై విష్ణువర్ధన్ సి బ్బంది తదితరులు పాల్గొన్నా రు.

## బుద్ధునితో నా ప్రయాణం నాటికను జయప్రదం చేయండి



**వాంకిడి, జూలై 9 (ప్రజాజ్యోతి):** వాంకిడి మండల కేంద్రంలో నీ ముండ ప్రహ్లాద్ ఫంక్షన్ హాల్ లో గురువారం నిర్వహించే బుద్ధునితో నా ప్రయాణం అనే తెలుగు నాటికను మండల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని దళిత సంఘాల నాయకులు కోరారు. బాగ్వాన్ బుద్ధుడు ప్రపంచానికి అందించిన శాంతి మార్గాన్ని మరింత విపులంగా తెలుసుకోవడం కోసం ఈ నాటికను ప్రతి ఒక్కరు చూడ దగిందని,యుద్ధం వద్దు, శాంతే ముద్దు అని బుద్ధుడు సర్వ మానవాళికి చెప్పిన మార్గాన్ని కొత్తంకోణంలో చూపబడుతుందని భారతీయ బౌద మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్, సమత సైనిక్ దళ్ జిల్లా బాధ్యులు దుర్గం సందీప్,అంబేద్కర్ సంఘం అధ్యక్షులు దుర్గం దుర్గాజి లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా హైదరాబాద్ నుండి మాజీ డిజిపి ఆంజనేయ రెడ్డి, లతారాజ ఫౌండేషన్ , అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ హైదరాబాద్ చైర్మెన్ కే.కే రాజా,భారతీయ బౌద్ధ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ పరంధాములు, తోపాటు మరికొంత మంది హాజరవుతున్నారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బౌద్ధ సంఘం అధ్యక్షులు శ్యామ్ రావు లహుజి దుర్గే, రాజేశ్వర్ ఉప్రే, వర్ష వాస్ కమిటీ అధ్యక్షులు పాండుజి జాడే ,సంఘం నాయకులు రోషన్ ఉప్రే, ప్రతాప్, మనోజ్, జయరాం,దుర్గం దీపక్, స్వాగత్ ,మారుతి,ఇంద్రజిత్, చునార్కర్ లడ్డు,సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కులు కాలరాసే లేబర్ కోడ్‌లను రద్దుచేయాలి




**లక్ష్మణ చాంద, జూలై 9 (ప్రజాజ్యోతి) :** కేంద్ర ప్రభుత్వం తెచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని కార్మిక చట్టాలను యధావిదంగా పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్త సార్వత్రిక లేబర్ సమ్మెలో భాగంగా బుధవారం రోజున మండల కేంద్రంలో ఆశా కార్యకర్తలు, అంగన్వాడీలు ర్యాలీ ధర్నా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు వెస్లీ మాట్లాడుతూ మన దేశ ప్రదాన మంత్రి నరేంద్ర మోడీ తాను అధికారంలో వస్తే దేశంలో ఉన్న కుటీర పరిశ్రమలను కాపాడుతానని ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేస్తానని హామీ ఇచ్చి తాను అధికరంలోకి వచ్చి 11సంవత్సరాలు అయిపోతున్న నేటి వరకు తానిచ్చిన హామీలను అమలు చేయలేదని విమర్శించారు.కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని స్వదేశీ జపం చేసిన మోడీ ఆదాని, అంబానీ విదేశీ కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చి భారతదేశ కార్మికలను శ్రమ దోపిడికి గురి చేస్తున్నారని ఆరోపించారు. వెంటనే కార్మిక రంగాన్ని అభివృద్ధి పరిచేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు, అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ సాగుకు రైతులు ముందుకు రావాలి

## ఆయిల్ పామ్ సాగు పై వ్యవ సాయ ఉద్యాన శాఖల సం యుక్త సమావేశం





**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 9 (ప్రజా జ్యోతి ):** ఆయిల్ ఫామ్ సాగుకు రైతు లు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పిలుపు ని చ్చారు. జిల్లా కలెక్టరేట్ సమా వేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధ్యక్షతన ఆయిల్ పామ్ సాగుపై వ్యవసాయ, ఉ ద్యాన శాఖలతో సంయుక్త స మావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ" జిల్లాలోని రై తులు ఆయిల్ ఫాం సాగుకు ముందుకు రావాలని కోరారు. ఆయిల్ పామ్ సాగు రైతులకు లాభదాయకమని,వ్యవసాయ ఉద్యాన శాఖలు సంయుక్త కృ షితో 2025-26 సాగు లక్ష్యాల ను పూర్తి చేయాలనీ తెలిపా రు. అలాగే మండల వ్యవసా య అధికారి వారిగా సాగు ల క్ష్యాలను నిర్దేశించి, పూర్తి చే యాల్సిందిగా ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసా య అధికారి శ్రీధర్ స్వామి, జి ల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శా ఖ అధికారి ఎస్.సుధాకర్ , ప్రి యునిక్ ఇండియా ప్రైవేట్ లి మిటెడ్ కంపెనీ డిజిఎం మల్లే శ్వరరావు, వ్యవసాయ, ఉ ద్యాన అధికారులు, వ్యవ సా య విస్తరణ అధికారులు తది తరులు పాల్గొన్నారు.

# ఆర్వో మినరల్ వాటర్ ప్లాంట్ అందజేసిన పూర్వ విద్యార్థులు



**రామకృష్ణాపూర్, జూలై 9 (ప్రజాజ్యోతి):** రామకృష్ణాపూర్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాయ్స్ హై స్కూల్ 1990-91 పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు రూ.30 వేల విలువైన ఆర్వో మినరల్ వాటర్ ప్లాంట్ ను జెడ్పి బాలుర పాఠశాల వారికి బుధవారం అందజేశారు. పాఠశాలలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ గద్దె రాజు, మందమర్రి మండల విద్యాధికారి దత్తు మూర్తి చేతుల మీదుగా ఆర్వో మినరల్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు. మున్సిపల్ కమిషనర్, మండల విద్యాధికారి మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు శుద్ధమైన తాగునీటిని అందించేందుకు 1990- 91 పదో తరగతి పూర్వ విద్యార్థులు ఆర్వో మినరల్ వాటర్ ప్లాంట్ ను అందజేయడం అభినందనీయమన్నారు. ఈ పూర్వ విద్యా ర్థులను ఆదర్శంగా తీసుకొని పాఠశాల చదివిన ఇతర విద్యార్థులు కూడా పాఠ శాల అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్.శ్రీనివాస్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కోమల, పూర్వ విద్యార్థుల కమిటీ కన్వీనర్ లక్షెట్టి లక్ష్మణ్ మూర్తి, కో కన్వీనర్లు బావండ్ల పెల్లి శ్రీనివాస్, ఈదునూరి సారంగరావు, పి. రమాదేవి పాల్గొన్నారు.

# కీచక ఉపాధ్యాయుడి చుట్టూ నిరసన మంటలు

### *తగినశిక్ష లేకుంటే తరగతుల్లోకి అడుగుపెట్టమన్న విద్యార్థినులు*

**చెన్నూరు, జూలై 9 (ప్రజాజ్యోతి):** విద్యాబుద్దులు నేర్పించాల్సిన ఉపాధ్యాయుడే కీచకుడై విద్యార్థినీల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తుండగా విద్యార్థినీలు ఆవేదన వ్యక్తం చేస్తూ రోడ్డుపై బైటాయించి ఆందోళన చేపట్టిన ఘటన కోటపల్లి మండల కేంద్రంలో దుమారం లేపింది. చెన్నూరు నియోజకవర్గ పరిధిలోని కోటపల్లి బాలికల ఆశ్రమ పాఠశాలలోని ప్రధానోపాధ్యాయుడు అట్టెం అశోక్ గత కొంత కాలంగా తమ పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడని, అతని అసభ్య ప్రవర్తన కారణంగా తీవ్ర మనోవేదనకు గురవుతూ చదువుపై దృష్టి సరించలేక పోతున్నామని, అతని ప్రవర్తనపై ఉన్నతాధికారులకు పిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని వారు అసహనం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అతనిపై చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఆందోళన విరమించబోయేది లేదని వారు పేర్కొన్నారు. విషయం తెలిసిన అధికారులు, పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని ప్రధానోపాధ్యాయుడు అశోక్ పై చర్యలు తీసుకుంటామని విద్యార్థినీలకు నచ్చజెప్పదంతో విద్యార్థినీలు ఆందోళన విరమించారు. దీనితో విద్యార్థినీలపై అసభ్యంగా ప్రవర్తించిన ప్రధానోపాధ్యాయుడు అశోక్ పై, విద్యార్థినీలు పిర్యాదు చేసినా స్పందించని అధికారయంత్రాంగంపై ప్రజలు తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు.



# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే తన లక్ష్యం

### *ఎమ్మెల్యే పాయల శంకర్*





**ఆదిలాబాద్ బ్యూరో, జులై 9, (ప్రజాజ్యోతి):** నియోజకవర్గ ప్రజలకు మెరు గైన వైద్యం అందించడమే తన లక్ష్యమని అదిలాబాద్ ఎమ్మె ల్యే పాయల్ శంకర్ అన్నారు. బేలాలో ప్రాథమిక ఆరోగ్య కేం ద్రాన్ని బుధవారం ఎమ్మెల్యే సందర్శిం చారు. ఈ సందర్భంగా రోగులకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. అనం తరం ఎమ్మెల్యే మాట్లా డుతూ ఇటీవల జిల్లా ఇన్చార్జి మంత్రి షెడ్యూల్ బిజీ ఉండడం కార ణంగా ప్రాథమిక ఆరోగ్య కేం ద్రం ప్రారంభించలేక పోయా మన్నారు. కానీ వర్షాకాలం సీజన్ నేపథ్యంలో ప్రజలకు ఇబ్బంది కలగవద్దు అనే ఆలో చనతో ఆరోగ్య కేంద్రాన్ని ప్రారం భించామని వివరించారు. పెం డింగ్ లో ఉన్న పనులను త్వ రగా పూర్తి చేసేలా చర్యలు తీ సుకుంటానని హామీ ఇచ్చారు. పిహెచ్ సి భవనాన్ని సందర్శిం చి నప్పుడు కాంగ్రెస్, బీ ఆర్ ఎ స్ నాయకులు చేసిన వ్యాఖ్య లను ఖండించారు. కాంగ్రెస్, బీ ఆర్ఎస్ నాయకులు మాట్లాడే టప్పుడు ఆలోచించి మాట్లాడా లని హితువు పలికారు. ఆది లాబాద్ కు మంచి జరగాలని తన ఆలోచన అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కృషితో ఇప్ప టికే జిల్లాకు కార్పరేట్ స్థాయి లో సూపర్ స్పెషాలిటీ, పేషంట్ కేర్ ఆసుపత్రులను ఏర్పాటు చేశామన్నారు. ఈకార్యక్ర మలో మండల నాయకులు ఇంద్రజి త్, మురళీధర్, దత్తానికం రా ము, రాకేష్, నవీన్, మోరేష్, గణేష్, విజయ్, అశోక్ రెడ్డి, కర్ణాకర్ రెడ్డి పా ల్గొన్నారు.

# ఘనంగా గోరింటాకు పండుగ



**కాగజ్ నగర్ రూరల్, జూలై 9 (ప్రజాజ్యోతి):** ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని కాగజ్ నగర్ పట్టణం బట్టుపల్లి చౌరస్తలోని మున్నూరు కాపు సంఘ భవనంలో మొట్ట మొదటిసారిగా తెలంగాణలో ఆనవాయితీగా వస్తున్న ఆషాడ మాస గోరింటాకు వేడుకలను కాగజ్ నగర్ పట్టణంలోనీ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ పండుగ సందర్భంగా మహిళలు అందరు సాంప్రదాయ వస్త్రధారణతో హాజరై, పరస్పరం గోరింటాకు వేయించు కుంటూ ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా తాలూకా అధ్యక్షుడు సుంకరి తిరుపతి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్నూరు కాపు సంఘ భవనంలో నిర్వహించిన తొలి గోరింటాకు పండుగకు పెద్దఎత్తున మహిళలు హాజరైనందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ ఆధ్యాత్మిక మరియు సాంప్రదాయ కార్యక్రమాలు, మహిళల ఐక్యతకు బలాన్ని ఇచ్చే విధంగా జరుగుతున్నాయని తెలిపారు. ఈ వేడుకలో తాలూకా ప్రధాన కార్యదర్శి గోలెం వెంకటేశం, తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం జాయింట్ సెక్రటరీ ఎమ్మాజి సంతోష్ , తాలూకా కోశాధికారి కస్తూరి అఖిలేష్, తాలూకా ఆర్గనైజింగ్ సెక్రటరీ బర్ల కిరణ్, తాలూకా సంఘం ఉపాధ్యక్షులు పిరిసింగుల కోటేష్, పట్టణ అధ్యక్షుడు సిద్ధం శ్రీనివాస్, మరియు పట్టణ మహిళాలు ఎమ్మాజి శారద, పార్వతీ లావణ్య, గోలెం లక్ష్మీ , పిరిసింగుల అనూష,సిద్ధం రాజేశ్వరి . తదితరులు పాల్గొన్నారు.

# వైష్ణవ సదన్ నారాయణ మహారాజ్ ఆధ్వర్యంలో గురు పూర్ణిమ



**ఇచ్చోడ రూరల్, జూలై 9 (ప్రజా జ్యోతి ):** ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం పట్వారి గూడా గ్రామం లోని శ్రీ సీతారామ ఆంజ నేయ రామ మందిరంలో గురు పూర్ణిమ మహో త్సవం నిర్వ హిస్తున్నట్లు నిర్వాహకులు తె లిపారు. గురువారం మధ్యా హ్నం 12 గంటల నుంచి రెండు గంటల వరకు వైష్ణవ సదన్ నారాయణ మహారాజ్ మధుర వాణి వాత్సల్యతో గురు పూర్ణి మ మహోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు వైష్ణవ సదన్ భక్తులు తెలిపారు. ఈ కార్యక్ర మానికి పరిసర గ్రామాల ప్రజ లు, మండల వాసులు పాల్గొని తమ జన్మను సార్థకత చేసుకో వాలని కోరారు.

# ఇంటర్ విద్యార్థులకు 11న సాఫ్ట్ వేర్ రంగంలో ఉద్యోగ మేళా

### *ఆర్ ఐ ఓ జాదవ్ గణేష్*

**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 9 (ప్రజాజ్యోతి ):** జిల్లా ఇంటర్మీడియేట్ విద్యాధి కారి, హెచ్ సి ఎల్ టెక్నా లోజి స్ వారు నిర్వహిస్తున్న టెక్ బీ కార్యక్రమం కొరకు 2024- 202 5 సంవత్సరంలో ఇంటర్ పూర్తి చేసుకున్న వారు ఎంపిసి, ఎం ఈసి, సిఈసి బైపిసి వొకేషనల్ కం ప్యూటర్స్ లో విద్యార్థులకు ఈ నెల 11(శు క్రవారం) న ఉద యం 10 గంటలకు జిల్లా కేం ద్రం లోని గిరిజన సంక్షేమ బా లుర జూనియర్ కళాశాల ఆవ రణలో మెగా జాబ్ డ్రైవ్ నిర్వ హించనున్నట్లు జిల్లా ఇంటర్మీ డియేట్ విద్యాధికారి జాదవ్ గణేష్ కుమార్ తెలిపారు. జి ల్లాలోని విద్యార్థిని,విద్యార్థు లు ప్రభుత్వ, ప్రభుత్వ రంగ, ప్ర వేట్ కళాశాలలో 2024 లేదా 2025 లో ఎంపిసి ఎం ఈసి సిఈసి బైపిసి వొకేషనల్ కం ప్యూటర్స్ లో 75% ఓవరాల్ గాను, 60% మ్యాతమాటిక్స్ లో మార్కులు పొంది అర్హులైన అభ్యర్థులు తమ పదో తరగతి పాస్ సర్టిఫికెట్ నకలు, ఇంటర్మీ డియట్ సర్టిఫికెట్ నకలు, ఆ ధార్ కార్డు నకలు,ఒక ఫోటో, ఆండ్రాయిడ్ మొబైల్ తో డ్రైవ్ స్థలానికి హాజరుకావాలని కో రారు. పూర్తి వివరాలకు ఈ క్రింది హెచ్.సి. ఎల్. ప్రతినిది సెల్ఫోన్ నెంబర్ ను 80740 65803 / 79818 34205 సంప్రదించాలని పేర్కొన్నారు.

# కన్నుపడితే కబ్జానే...



- చెన్నూరులో రెచ్చిపోతున్న భూ మాఫియా
- ప్రభుత్వ స్థలాలపై కన్నేసి ప్లాట్ల రూపంలో అమ్మకాలు
- అమాయక ప్రజలే లక్ష్యంగా భారీ మోసాలు
- చర్యలు చేపట్టకుండా కొమ్ము కాస్తున్న అధికారయంత్రాంగం

**చెన్నూరు,జూలై 9 (ప్రజాజ్యోతి):** ప్రభుత్వ స్థలాల ఆక్రమనే లక్ష్యంగా చేసుకొని చెన్నూరు పట్టణ కేంద్రంలో ఓ ముఠా రెచ్చిపోతుంది. ప్రభుత్వ, అసైండ్ స్థలాలను ఆక్రమించి యదేశ్చగా అమాయక ప్రజలకు తక్కువ ధరలకే ఫ్లాట్లు అమ్ముతున్నట్లుగా మభ్యపెడుతూ రియల్ దందా నిర్వహిస్తున్నా అధికారులు చూసి చూడనట్లు వ్యవహారిస్తున్నారనే ఆరోపణలు స్థానికంగా వినిపిస్తున్నాయి. కొద్ది రోజుల క్రితం తహసీల్దార్ కార్యాలయంలో రికార్డు అసిస్టెంట్ గా విధులు నిర్వహించిన ఓ వ్యక్తితో పాటు పట్టణానికి చెందిన కొందరు అక్రమార్కులు ఓ ముఠాగా ఏర్పడి భారీ అక్రమాలకు తెర లేపుతున్నారనే ఆరోపణలున్నాయి. అమాయక ప్రజల పట్ల మోసాలకు పాల్పడుతున్నారనే ఆరోపణలపై వారిపై కేసులు నమోదై ఉన్నప్పటికీ వారి ఆగడాలకు అధికారులు అడ్డుకట్ట వేయకపోవడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తే రౌడీ షీట్, పీడీ యాక్టు ఓపెన్ చేస్తామని పలువురు పోలీస్ ఉన్నతాధికారులు హెచ్చరిస్తున్నారే తప్ప కార్యాచరణ రూపు దిద్దుకోకపోవడంపై స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

## అధికారుల నిర్లక్ష్యమే వారికి రక్ష..

ప్రభుత్వ, అసైండ్ భూములను ఆక్రమించి అట్టి స్థలాల్లో రియల్ దందా నిర్వహిస్తూ మోసాలకు పాల్పడుతున్న అక్రమార్కులపై అధికారులు చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం వహిస్తుండడమే వారి పాలిట రక్షగా మారి మరిన్ని మోసాలకు తెర లేపేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. బస్ డిపో స్థలంతో పాటు సర్వే నెం 840లో గల ప్రభుత్వ స్థలాల్లో అధికారుల సహకారంతో స్థలాలు అమ్మి భారీగా సొమ్ము చేసుకుంటున్నా వారి నుండి మామూలుగానే తీసుకుంటూ అక్రమార్కులకు అధికారులే కొమ్ము కాస్తున్నట్లు స్థానికులు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. ఇలాంటి అక్రమా ర్కులపై అక్రమార్కులకు కొమ్ము కాస్తున్న అధికారులపై మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి దృష్టి సారించాల్సిన అవసరం ఉన్నదని, స్థానిక పోలీస్ స్టేషన్లో వాసుదేవ రావు సీఐగా విధులు నిర్వహిస్తున్న సమయంలో ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి తప్పుడు పద్దతిలో రియల్ దందా నిర్వహిస్తే రౌడీ షీట్ ఓపెన్ చేస్తామని అట్టి అక్రమార్కులను హెచ్చరించినా వారిలో మార్పు రాలేదని, ఇప్పటికైనా చట్టపరమైన చర్యలు చేపట్టి అమాయక ప్రజలను అట్టి అక్రమార్కుల భారి నుండి కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

### ముఠా భారీ మోసం బయటపడిందిలా

పట్టణ ప్రజలకు త్రాగునీరు అందించాలనే ఉద్దేశ్యంతో మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అమృత్ 2.0 పథకంలో భాగంగా ట్యాంకు నిర్మాణం కోసం స్థలాన్ని పరిశీలించాలని రెవెన్యూ అధికారులకు ఆదేశాలు జారీ చేయగా, చెన్నూరు తహసీల్దార్ కార్యాలయ ఆవరణలోనే పట్టణ శివారు సర్వే నెం 840లో గల ప్రభుత్వ స్థలం ఉన్నట్లుగా రికార్డుల ఆధారంగా గుర్తించారు. అయితే అప్పటికే పలువురు అక్రమార్కులు తప్పుడు పత్రాలు సృష్టించి అమాయక ప్రజలకు ఫ్లాట్ల రూపంలో అమ్మడంతో కొందరు ఇళ్ల నిర్మాణం చేపట్టి మున్సిపాలిటీ నుండి ఇంటి నెంబర్లు కూడా పొందినట్లు గుర్తించి, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఆదేశాలతో అట్టి ఇంటి నెంబర్లను బ్లాక్ చేసి ట్యాంకు నిర్మాణం చేపట్టారు. వ్యవహారంలో మున్సిపల్, రెవెన్యూ అధికారుల హస్తాలు ఉన్నట్లుగా అధికారులు గుర్తించినప్పటికీ, వారి తప్పిదాలను కప్పిబుచ్చాలనే ఉద్దేశ్యంతో కేవలం ట్యాంకు నిర్మాణం కోసం కొంత స్థలాన్ని కేటాయించి ఇంటి నెంబర్లను మాత్రమే రద్దు చేసి చేతులు దులుపుకోగా, అక్రమార్కుల చేతుల్లో మోసపోయాం న్యాయం చేయండి మొర్రో అంటూ భూములు కొనుగోలు చేసిన అమాయక భాదితులు గోడు వెళ్ళబో సుకున్నా అక్రమార్కులపై చర్యలు తీసుకోకపోవడం షోచనీయం.

# నానో ఎరువుల పట్ల రైతులకు అవగాహన కల్పించాలి

- నానో డిఎపి ఎరువులు మట్టి ఆరోగ్యాన్ని మెరుగు పరిచి పంట దిగుబడులు పెంచుతుంది
- జిల్లా కలెక్టర్ రాజర్షి షా
- నానో-డి.ఎ.పి వాడకం పై అవ గాహన సమావేశం



**ఆదిలాబాద్ బ్యూరో, జులై 9 (ప్రజాజ్యోతి):** నానో డి ఏ పి వాడకం వల్ల మట్టి ఆరోగ్యాన్ని మెరుగు పరచడమే కాకుండా పంట దిగుబడులను సైతం పెంచుతాయని, నానో డిఏపి ఎరువు ల పట్ల రైతులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా స్పష్టం చేశారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం వ్యవసాయ శాఖ , ఉద్యాన శాఖ అధికారులతో కలసి నానో-డి.ఎ.పి వాడకం, ఆవశ్యకతపై అవగాహన క ల్పించే సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశాన్ని కోర మండల్ కంపెనీ ఆధ్వర్యంలో నిర్వహించారు.కలెక్టరేట్ స మావేశ మందిరంలో బుధవా రం కోర మాండెల్ ఇంటర్నేష నల్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నానో ఎరువులపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాజర్షి షా ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రైతులకు నానో ఎరువుల ఉపయోగం, వ్య వసాయంలో వాటి ప్రాముఖ్య త గురించి వివరించారు. సాం కేతికత ఆధారిత వ్యవసాయ విధానాలు స్వీక రించాల్సిన అ వసరం ఉందని, నానో ఎరువు లు, మట్టి ఆరోగ్యాన్ని మెరుగు పరచడమే కాక, పంట దిగుబ డుల పెంపును కూడా కలుగ జేస్తాయని పేర్కొన్నారు. రైతు లు ఈ కొత్త పరిజ్ఞానాన్ని ఉప యోగించుకొని ఆర్థికాభివృద్ధి దిశగా అడుగులు వేయాలన్నారు.ఈ సందర్భంగా కోర మండల్ కంపెనీ దక్షిణ మండ ల అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, "గ్రోమోర్ నానో డి.ఎ.పి. పంట ల ఆధారంగా సాంప్రదాయ డి. ఎ.పి వాడకాన్ని నుండి 1 బ స్తా వరకు భర్తీ చేయగల సామ ర్థ్యం కలిగి ఉంధని , దీని లోని 60-80 నానో కణాలు 50 నానో మీటర్ల కన్నా చిన్నవి కా వడంతో, ఇవి విస్తృత ఉపరి తలాన్ని కవర్ చేయగలవని ఆన్నారు.ఈ ద్రవరూప ఎరువు వాడకం ద్వారా వ్యవసాయ రంగంలో ఒక విప్లవాత్మక మా ర్పు సంభవించనుందని తెలి పారు.కోరమాండల్ సంస్థ ప్రతి నిధులు శిక్షణలో నానో ఎరు వుల తయారీ విధానం, వాటి ప్రయోజనాలు, వాడే విధానం వంటి అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో కోరమండల్ కంపెనీ తరఫున సీనియర్ ఏ. వి.పీ. భాస్కర్ రెడ్డి, డా. సుధా కర్ రెడ్డి (డివిజనల్ అగ్రోనమిస్ట్), మాధవన్, నాగరాజు పా ల్గొన్నారు.ట్రైనీ కలెక్టర్ సలోని ఛాబ్రా, జిల్లా వ్యవసాయ అధి కారి శ్రీధర్ స్వామి, జిల్లా ఉ ద్యానశాఖ అధికారి సుధాకర్ , తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి సీతక్క జన్మదినోత్సవంలో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ నేతలు





**ఆదిలాబాద్ బ్యూరో , జూలై 9 (ప్రజా జ్యోతి ):** తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ - శిశు సంక్షేమ శాఖ మంత్రి ధన సరి అనసూయ (సీతక్క) జన్మ దినోత్సవంలో ఆదిలాబాద్ జి ల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. సీతక్క జన్మది నం సందర్భంగా ములుగు ని యోజకవర్గం లో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. ఈ జన్మదిన వేడుకల్లో ఆదిలాబాద్ జిల్లా కు చెందిన తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రా ష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి పాల్గొని శాలువా తో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాం క్షలు తెలిపారు. శ్రీకాంత్ రెడ్డి వెంట బోథ్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రఫుల్ రెడ్డి, సిరి కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ ఇమామ్, మా వల మండల కాంగ్రెస్ పార్టీ అ ధ్యక్షులు ధర్మపురి చంద్రశేఖర్, మాజీ వైస్ ఎంపీపీ అట్ల గోవర్ధ న్ రెడ్డి, కో -ఆప్షన్ మెంబర్ ర హీమ్ ఖాన్, సీనియర్ నాయ కులు నలిమేల నవీన్ రెడ్డి, కు దురుపాక సురేష్, రెండ్ల రాజ న్న, అక్షయ్ పా ల్గొన్నారు.

# హద్దు మీరితే ఫోక్సో చట్టం



## కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ జిల్లా ప్రతినిధి , జూలై 9 (ప్రజా జ్యోతి ): విచక్షణను కోల్పోయి హద్దు మీరి అమ్మాయిలపై అఘాయిత్యాలకు పాల్పడితే ఫోక్సో చట్టం కింద శిక్ష తప్పదని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సూచించారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో స్థానిక దివ్య గార్డెన్ లో నిర్వహించిన ఫోక్సో చట్టంపై అవగాహన కార్యక్రమానికి ఆమె హాజరై మాట్లాడారు. హద్దు మీరి ప్రవర్తిస్తే ఫోక్సోచట్టం కింద కేసులు నమోదు అయితే కఠిన శిక్షలు ఉంటాయని అని ఆమె వివరించారు. పాఠశాల స్థాయి నుండి విద్యార్థులకు పలు చట్టాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రధానంగా భద్రతకు సంబంధించిన చట్టాలను వివరించాలని అన్నారు.మండల విద్యాశాఖ అధికారులు అన్ని పాఠశాలల ఉపాధ్యాయులకు ఈ చట్టం పర్యవసనాలను తెల్పాలన్నారు. 2012 వ సంవత్సరం నుండి అమలుకు వచ్చిన ఈ చట్టం 18 సంవత్సరాల లోపు బాల బాలికలపై అఘాయిత్యాలకు పాల్పడితే తగిన చర్యలు ఉంటాయని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్న డేవిడ్ రాజు ఈ చట్టపై కూలంకుషంగా వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీవాణి, అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఎల్ ఎస్ ఏ సెక్రటరీ రాధిక, జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు, మండల విద్యాశాఖ అధికారులు ఆయా పాఠశాలల యాజమాన్యాలు ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.





# పట్టణంలో అమృత్ పథకం ద్వారా మౌలిక సదుపాయాలు

## జిల్లా కలెక్టర్ రాజర్షి షా



ఆదిలాబాద్ బ్యూరో, జూలై 9 (ప్రజా జ్యోతి ): పట్టణాలలో అభివృద్ధి కార్యక్ర మాలతో పాటు ప్రజలు ఎలాం టి ఇబ్బందులకు గురికాకుండా మౌలిక సదుపాయాలు ఏర్పా టు చేయడం కోసం ఏర్పాటు చేసిన అమృత్ పథకం ద్వారా ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ప్ర జా సమస్యలు పరిష్కరించడం తోపాటు మౌలిక వసతులు ఏ ర్పాటు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. అమృత్ 2.0 పథకం కు సం బంధించిన నీటి సరఫరా, అభి వృద్ధి పనులు, ఎస్ టి పి ల ని ర్మాణం పనుల పురోగతి పై జి ల్లా కలెక్టర్ రాజర్షి షా,ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఆద్వర్యం లో కలెక్టర్ ఛాంబర్ లో సమీక్ష స మావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో ఆర్డీఓ వినోద్ కుమార్, ఎమ్మార్వో శ్రీనివాస్, (అర్బన్), ఎమ్మార్వో (రూరల్) పబ్లిక్ అండ్ హెల్త్ ఈఈ, మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ ఈఈ, మున్సిపల్ డిప్యూటీ ఈఈ, సంబంధిత ఏజెన్సీ అధి కారులు పాల్గొన్నారు. ఈ సం దర్భంగా కలెక్టర్ రాజర్షి షా, ఎ మ్మెల్యే పాయల్ శంకర్ లు మా ట్లాడుతూ అమృత్ పథకం పట్టణ ప్రాంతాల్లో మౌలిక స దుపాయాల అభివృద్ధి కోసం ప్రారంభించడం జరిగిందని, ప ట్టణ అభివృద్ధి లో అమృత్ ప థకం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ముఖ్యంగా నీటి సరఫరా, మురుగు వకాస, ప ట్టణ గ్రీన్ స్పేస్ లు, రోడ్ల వంటి ప్రాజెక్టులపై దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. ప్ర తి ప్రాజెక్టు నాణ్యతా ప్రమాణా లకు అనుగుణంగా, సమయ పాలనతో పూర్తి చేయాలని, ప్ర జల అవసరాలను గుర్తించి ప్రా జెక్టులను ప్రాధాన్యతాక్రమంలో అమలు చేయాలని సూచించా రు.

# ఉమ్మడి ఆదిలాబాద్‌లో సార్వత్రిక సమ్మె విజయవంతం

కేంద్ర ప్రభుత్వ కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కార్మిక, రైతు సంఘాల సంయుక్త కార్యాచరణ సమితి పిలుపు మేరకు బుధవారం జరిగిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా సంపూర్ణంగా, ప్రశాంతంగా జరిగింది. సార్వత్రిక సమ్మెకు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది.




- జిల్లా వ్యాప్తంగా ర్యాలీలు, ధర్నాలు
- నాలుగు కార్మిక కోడ్‌లు రద్దు చేయాలి
- కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు

ఆదిలాబాద్ బ్యూరో , జూలై 9 (ప్రజా జ్యోతి ): కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా పలు కార్మిక సంఘాలు బుధవారం సార్వత్రిక సమ్మెకు పిలుపు నిచ్చా యి. ఈ నేపథ్యంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కార్మిక సంఘాల సమ్మె విజయవంతమైంది. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా కార్మిక సంఘాలు ర్యాలీలు ధర్నాలు నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు కార్మిక వ్యతిరేక కార్యకలాపాలకు వ్యతిరేకంగా ఈ నిరసనలు నిర్వహించినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు కేంద్ర ప్రభుత్వం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను యధావిధిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు కార్మిక హక్కులను కాపాడాలని వారు కోరారు. అదిలాబాద్ నిర్మల్, మంచిర్యాల, కొమరం భీమ్ ఆసీఫాబాద్ జిల్లా కేంద్రా లతో పాటు మండలాలు తది తర ప్రాంతాలలో ఉమ్మడి ఆది లాబాద్ జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ర్యాలీలు నిర్వహించారు. ఏటియుసి, సిఐటియు తదితర కార్మిక సంఘాలు ఆ ధ్వర్యంలో ఈ నిరసనలు తెలిపారు. పలు ఆదివాసి సంఘా లు సైతం ఈ సమ్మెకు మద్దతు నిచ్చాయి.

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాల నీ తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం (టిఎజిఎస్ ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూసం సచిన్ డిమాండ్ చేశారు. బుధవారం ఇచ్చోడమండల కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో జరి గిన సమ్మె లో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కనీస వేతనం నెలకు రూ26,000 చెల్లించాలని, కాంట్రాక్ట్ కార్మికు లను, స్కీమ్ వర్కర్లను రెగ్యులర్ చేయాలని, ఉపాధి హామీ ని అవుట్సోర్సింగ్ చేయడం, స్థిర-కాల ఉపాధిని తీసుకు రా వడం, ఆమోద యోగ్యం కాద ని అన్నారు. అన్ని రకాల కాం ట్రాక్టు కార్మికులకు సమాన పని కి సమాన వేతనం కల్పించాల ని డిమాండ్ చేశారు. ఇ.పి.ఎఫ్ పెన్షన్ కనీసం రూ.9000 చెల్లిం చాలని, వ్యవసాయ కార్మికుల తో సహా అన్ని వర్గాల కార్మికు లకు సామాజిక భద్రత కల్పించాలని, గిగ్ వర్కర్లు, మత్స్యకారులు, గృహ కార్మికులు, అతిథి కార్మికులు, స్కీమ్ వర్కర్లు, పోర్టర్లు, దుకాణదారులు, మోటారు కార్మికులు, నిర్మాణ కార్మికులు, భద్రతా కార్మికులు, హౌస్ కీపింగ్ కార్మికులు మొద లైన వారికి వైద్య సహాయం, పిఎఫ్, బోనస్ పై ఉన్న అన్ని పరిమి తులను తొలగించాలని డి మాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను, ప్రభుత్వ సంస్థలను ప్రైవేట్ రంగానికి బదిలీ చేయడాన్ని ఆపా లని, జాతీయ ఆస్తుల అమ్మకా న్ని నిలిపివేయాలని, ఖనిజ వనరుల తవ్వకాల ప్రతిపాదిత చట్టాన్ని సవరించాలని, బొగ్గు, ఇతర గనుల నుండి వచ్చే లాభాలలో 50 శాతాన్ని సంబంధి త కార్మికుల కోసం, ముఖ్యంగా రైతులు, గిరిజన వర్గాల సంక్షే మం కోసం కేటాయించాలని, ప్రభుత్వం అన్ని ఆహార ధాన్యాలను స్వామినాథన్ సిఫార్సు ప్రకారం (సి2 ప్లస్ 50) మద్దతు ధరకు కొనుగోలు చేయాలని కోరారు. విత్తనాలు, ఎరువులు, విద్యుత్తు పై రైతులకు ఇ చ్చే రాయితీలను పెంచాలని,




పంటల బీమాను ప్రవేశ పెట్టా లని, రుణ బాధ్యతను రద్దు చే యాలని. కిసాన్ మోర్చా ప్రారంభించిన చారిత్రాత్మక పోరా టం నేపథ్యంలో, కేంద్ర ప్రభు త్వం రైతు సంఘాలకు ఇచ్చిన అన్ని లిఖితపూర్వక హామీల ను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్ సవరణ చట్టం-2022ని రద్దు చేయాలని, విద్యుత్ రంగంలో ప్రైవేటీకరణను విరమించు కోవాలని, ప్రీపెయిడ్ స్మార్ట్ మీ టర్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అటవీ హక్కుల చట్టాన్ని (ఎఫ్ఆర్ఎ) కఠినంగా అమలు చేయాలని, జీవ వైవిధ్య చట్టం, 2023-అటవీ వినియోగ చట్టానికి చేసిన సవరణలను ఉపసంహరించుకోవాలని, అ టవీ భూములను పెద్ద ఎత్తున దోచుకోవడానికి ప్రభుత్వానికి అధికారాలను కట్టబెట్టే సవ ర ణలన్నిటినీ తొలగించాలని, స్కీమ్ వర్కర్లను ఇ.ఎస్.ఐ పరిధిలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అశోక్, రవి, అంజి, సునీత, అను సయా, సునీత లక్ష్మి పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.




